# నీలగిరి ఎక్స్‌ప్రెస్

తెలుగు దిన పత్రిక



## విలేకరులు కావలెను

తెలంగాణ & ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలలో **(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
**& చైతన్య గళం** ఛానల్ లో పని చేయుటకు
- బ్యూరో ఇన్చార్జ్ లు
- జిల్లా స్టాఫ్ రిపోర్టర్ లు
- RC ఇన్చార్జ్ లు
- మండల రిపోర్టర్ లు
- క్రైమ్ రిపోర్టర్ లు

-జిల్లాల వారిగా ఆడ్ ఇన్చార్జ్ లు కావలెను. వివరాలకు మా WHATS APP నంబర్:- 9705770909 సంప్రదించండి.



సంచిక : 358 | సంపుటి : 2 | తెలంగాణ ఆంధ్రప్రదేశ్ | శనివారం | 15-2 -2025 | వెల : .రూ. 5.00




## గుమ్మడిదలను మరో లగచర్ల చేయొద్దు

- దంపుయార్డుతో కాలుష్యాన్ని నెత్తిన వేయకండి
- గుమ్మడిదలలో నిరసనకు హరీష్ రావు సంఘీభావం

**సంగారెడ్డి,**
గుమ్మడిదలను మరో లగచర్ల చేయవద్దని మాజీ మంత్రి హరీష్ రావు హెచ్చరించారు. ఇక్కడ డంప్‌యార్డు ఏర్పాటును ఉపసహంరించుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం -మిగతా 2 లో



# ప్రధాని మోడీ అసలు బీసీయే కాదు

### జనగణను తప్పించుకునేందుకే బీజేపీ విమర్శలు

- కులగణన సర్వేపై బీజేపీ, బీఆర్ఎస్‌ల తప్పుడు ప్రచారం
- రాహుల్ గాంధీ మాట శిరోధార్యంగా రాష్ట్రంలో కులగణన
- గాంధీభవన్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ సీఎం రేవంత్ వ్యాఖ్యలు



**హైదరాబాద్ (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
ప్రధాని మోడీ బీసీ కాదని.. ఆయన లీగల్లీ కన్వర్టెడ్ బీసీ అని ప్రధాని మోడీపై సీఎం రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. మోడీ పుట్టుకతో బీసీ కాదని.. ఆయన సీఎం అయ్యాక మోడీ కులాన్ని బీసీలో కలిపారని వ్యాఖ్యలు చేశారు. మోడీ కులం గురించి ఆషామాషీగా చెప్పడం లేదని.. అన్ని తెలుసుకునే ఆయన కులం గురించి మాట్లాడుతున్నానని అన్నారు. హైదరాబాద్ గాంధీభవన్‌లో నిర్వహించిన కులగణన, -మిగతా 2 లో

# డబుల్ ఇంజన్ సర్కార్‌తోనే తెలంగాణకు మేలు



- అప్పులు లేనిదే కదలలేని స్థితిలో ప్రభుత్వం
- పదేళ్ల బీఆర్ఎస్, యేడాది కాంగ్రెస్‌తో ఒరిగిందేమీ లేదు
- ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీని గెలిపించాలన్న కిషన్ రెడ్డి

**సంగారెడ్డి, (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
తెలంగాణలో అప్పులతో ప్రభుత్వం నడుస్తోందని, అప్పులు లేనిదే కదలలేని స్థితికి చేరిందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఘాటు వ్యాఖ్యలు చేశారు. మార్పు రావాలని కాంగ్రెస్ పార్టీకి ఓటేస్తే ఇచ్చిన 420 హామీలు అమలు చేయకుండా పూర్తిగా వైఫల్యం అయిందని విమర్శించారు. పదేళ్ళలో బీఆర్ఎస్ పై వ్యతిరేకత వస్తే కాంగ్రెస్ పార్టీపై పది నెలల్లోనే వ్యతిరేకత పెరిగిందన్నారు. తెలంగాణ మొత్తం కల్వకుంట్ల కుటుంబం చుట్టూ తిరిగేలా పదేళ్ల పరిపాలన చేశారని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ.. -మిగతా 2 లో





## కొత్త సీఈసీ నియామకం కోసం కసరత్తు

**న్యూఢిల్లీ**
ప్రస్తుత చీఫ్ ఎలక్షన్ కమిషనర్ రాజీవ్ కుమార్ ఈ నెల 18వ తేదీన పదవీ విరమణ చేయనున్నారు. ఈ నేపథ్యంలో సోమవారం ప్రధాని నరేంద్రమోడీ నేతృత్వంలో సెలక్షన్ కమిటీ సమావేశమై కొత్త సిఇసిని ఖరారు చేయనుంది. ప్రధాని నేతృత్వంలోని ముగ్గురు సభ్యుల సెలక్షన్ కమిటీలో ప్రధాని మోడీతోపాటు కేంద్ర న్యాయ శాఖా మంత్రి అర్జున్ రామ్ మేఘవాల్, లోక్‌సభ ప్రతిపక్షనేత రాహుల్‌గాంధీ సభ్యులుగా ఉంటారు. ఈ కమిటీ కొత్త సిఇసి పేరును ఖరారు చేయనుంది.

## పెద్దగట్టు జాతరకు రంగం సిద్దం

-భారీగా ఏర్పాట్లు చేసిన అధికారులు
-16 నుంచి 20 వరకు జాతర..ట్రాఫిక్ ఆంక్షలు




**సూర్యాపేట**
రాష్ట్రంలో రెండో అతిపెద్దదైన పెద్దగట్టు జాతరకు రంగం సిద్ధం అయ్యింది. ఈనెల 16 నుంచి 20 వరకు పెద్దగట్టు జాతర జరగనుంది. పెద్దగట్టు జాతరకు వచ్చే భక్తులకు -మిగతా 2 లో

# స్థానిక ఎన్నికలే లక్ష్యంగా రాజకీయాలు

- బీసీ నినాదంతో అడుగులేస్తున్న పార్టీలు
- రాష్ట్రమంతా కులగణన చుట్టే రాజకీయాలు
- కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన సర్వే తప్పులతడకగా మారిందన్న బీజేపీ, బీఆర్ఎస్‌లు
- కులగణన సర్వే ద్వారా లబ్ధి పొందాలన్న ఎత్తుగడలు

**నిజామాబాద్, (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
స్థానిక ఎన్నికలు దగ్గరపడుతున్న వేళ అందరిదీ బిసిల దారిగా మారింది. బిసిలపై గతంలో ఎప్పుడూ లేనంతగా ప్రేమను ఒలకబోస్తున్నారు. 42శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు. బిసి బిల్లు పెట్టి ఆమోదించాలని డిమాండ్ చేస్తున్నారు. -మిగతా 2 లో





## సుంకాలపై వెనక్కి తగ్గేది లేదు


- మీ చర్యలకు..మా ప్రతి చర్యలు ఉంటాయి
- మీరు తగ్గిస్తే..ఆ మేరకు మేమూ తగ్గుతాం
- ప్రధాని మోడీతో భేటీలో తేల్చేసిన ట్రంప్

**వాషింగ్టన్,**
సుంకాల విషయంలో వెనక్కి తగ్గేది లేదని అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ తేల్చి చెప్పారు. ఇది దేశ హితం కోసం తీసుకున్న నిర్ణయమని అన్నారు. భారత్ ఎంత మిత్ర దేశమైనా.. పరస్పర పన్నుల విషయంలో తగ్గేదేలే అని సున్నితంగా తేల్చి చెప్పారు. ప్రధాని మోదీ అమెరికా పర్యటనలో భాగంగా శ్వేతసౌధంలో -మిగతా 2 లో

## బీజేపీ లో ఇమడలేక పోతున్నా

- సొంత పార్టీతోనే పోరాడాల్సిన ఆగత్యం
- అవసరం లేదని చెబితే పార్టీని వీడుతా
- గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ సంచలన వ్యాఖ్యలు

**హైదరాబాద్, (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
బిజెపిలో ఇమడలేక పోతున్నానని గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. బీజేపీకి రాజీనామా చేసేందుకు రెడీగా ఉన్నట్లు కూడా ప్రకటించారు. పార్టీలో వేధింపులు తట్టుకోలేక -మిగతా 2 లో



# ప్రధాని మోడీ అసలు బీసీయే కాదు

(మొదటి తరువాయి)

ఎస్సీ వర్గీకరణపై పవర్ పాయింట్ ప్రజంటేషన్‌లో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన కుల గణన నివేదికను తప్పు అంటూ మోడీ, కేడీ బీసీలను మోసం చేయాలని చూస్తున్నారని ధ్వజమెత్తారు. ఇకపోతే నేను ఆఖరి రెడ్డి సీఎంను అయినా.. ఫర్వాలేదు. మా నాయకుడు ఇచ్చిన మాట నిలబెట్టేందుకు క్రమక్షశిణ కలిగిన ముఖ్యమంత్రిగా బాధ్యత తీసుకున్నానని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఇది నా నిబద్ధత. కులగణన.. నా కోసం, నా పదవి కోసం చేయలేదు. త్యాగానికి సిద్ధపడే.. కులాల లెక్కలు పక్కాగా తేల్చాం అని స్పష్టం చేశారు. మా నాయకుడి ఆదర్శం నిలబెట్టేందుకు నేను కార్యకర్తగా మిగిలేందుకు సిద్ధమని సీఎం రేవంత్‌రెడ్డి ఉద్వేగంగా అన్నారు.కొందరు ఆరోపిస్తున్నట్టు కులగణన సర్వేలో ఎలాంటి పొరపాట్లు జరగలేదన్నారు. ఇప్పుడు కులగణన సర్వేను తప్పు పడితే బీసీలు శాశ్వతంగా నష్టపోతారు. దేశం మొత్తం కూడా కులగణన సర్వే జరగాలని పార్లమెంట్‌లో మోదీని రాహుల్‌గాంధీ నిలదీశారని గుర్తు చేశారు. ఈ సర్వే జరగకూడదని మోదీ, కేసీఆర్ కలిసి కుట్ర చేస్తున్నారు. నరేంద్రమోదీ పుట్టుకతో బీసీ కులస్థుడు కాదు. గుజరాత్ సీఎం అయ్యాక ఆయన కులాన్ని బీసీ జాబితాలో చేర్చుకున్నారు. సర్టిఫికెట్ ప్రకారం మాత్రమే మోదీ బీసీ వ్యక్తి.. ఆయన వ్యక్తిత్వం మాత్రం అగ్ర కులం. కులగణన జరిగితే చట్ట ప్రకారం రిజర్వేషన్లు సాధించుకోవచ్చు. అధికారిక లెక్కలు ఉంటే బీసీల రిజర్వేషన్లు పెంచాలని సుప్రీంకోర్టు కూడా చెప్పొచ్చన్నారు. కులగణన సర్వే రెండో విడత అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి. కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావు ఇంటి ముందు మేలుకొలుపు డప్పు కొట్టాలని బీసీ సంఘాలకు విజ్ఞప్తి చేస్తున్నా. సర్వేలో పాల్గొనకపోతే సామాజిక బహిష్కరణే శిక్ష' అని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన కుల గణనకు సంబంధించిన వివరాలను ఆయన వెల్లడించారు. కేంద్రం జన గణనతో పాటు కులగణన చెయ్యాలి. అప్పుడు కేంద్ర లెక్కలు, మా ప్రభుత్వ లెక్కలను సరిపోల్చి చూద్దామని సవాల్ విసిరారు. కులగణన సర్వేలో పాల్గొనని కేసీఆర్, కేటీఆర్, హరీష్‌లను బహిష్కరణ చెయ్యాలి.. బహిష్కరణ కోసం మీ సమక్షంలో తీర్మానం చేస్తున్నానని అన్నారు. ప్రభుత్వ సర్వే తప్పుల తడక అని బీఆర్ఎస్ చెప్పే ప్రయత్నం చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. మనం కుల గణన విజయవంతంగా నిర్వహించడంతో ప్రధాని మోడీపై ఒత్తిడి వస్తుందనే భయంతో మన సర్వేను తప్పుడు సర్వే అని బీజేపీ వాళ్లు అంటున్నారని ఫైర్ అయ్యారు. సర్వేలో ఎక్కడ తప్పు ఉందో చెప్పాలని బీఆర్ఎస్, బీజేపీ నాయకులను బీసీలు నిలదీయాలని సూచించారు. బీఆర్ఎస్, బీజేపీ నేతల మాటలు వింటే బీసీలకు తీరని నష్టం జరుగుతోందన్నారు.

# సుంకాలపై వెనక్కి తగ్గేది లేదు

(మొదటి తరువాయి)

ఆ దేశాధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో భేటీ అయ్యారు. ఈసందర్భంగా ఇరువురు నేతలు సంయుక్త విలేకర్ల సమావేశంలో పాల్గొన్నారు. ఈసందర్భంగా రెసిప్రోకల్ టారిఫ్‌ల గురించి వచ్చిన ప్రశ్నకు ట్రంప్ స్పందిస్తూ.. భారత్ సహా ఇతర దేశాలపై విధిస్తున్న పన్నులను సమర్థించుకొన్నారు. 'ప్రస్తుతం మేము రెసిప్రోకల్ నేషన్ అంటే ఎదుటి దేశం ఎలా స్పందిస్తే.. అలానే ప్రతిస్పందించే దేశం..అన అన్నారు. భారత్ లేదా మరే దేశమైనా సరే.. మాపై తక్కువ పన్నులు విధిస్తే.. మేము కూడా అలానే టారిఫ్‌లు వేస్తాము. భారత్ మాపై ఎంత శాతం పన్ను విధిస్తే.. మేమూ అంతే ఛార్జి చేస్తాము. వారి సుంకాలు ఎంత ఎక్కువన్నది ఇక మా సమస్య కాదు. నా తొలివిడత పాలనలో అధిక టారిఫ్‌లపై చర్చించాము. కానీ, ఎలాంటి రాయితీలు పొందలేకపోయాం. అందుకే మేము తేలికైన మార్గాన్ని ఎంచుకొన్నాం. వారెంత విధిస్తే.. మేము అంతే ఛార్జి చేస్తాం. అమెరికా ప్రజల కోసం ఇదే సరైన చర్య అని అన్నారు. మాకు ఐరోపా అత్యంత సమస్యాత్మకం. ఎవరూ కనీవినీ ఎరుగని స్థాయిలో మాపై పన్నులు విధిస్తున్నారు. వారు చాలా విషయాల్లో అడ్వాంటేజ్ తీసుకొంటున్నారు. ఆ చర్యలతో మేము ఏమాత్రం సంతృప్తిగా లేము. ఇక చైనా విషయం మరింత భయంకరం. నేను అధికారంలోకి రాక ముందు కనీసం 10శాతం కూడా పన్ను విధించేవారు కాదు. నేను తొలిసారి పగ్గాలు చేపట్టినప్పుడు వారి నుంచి వందల బిలియన్ డాలర్లు పన్నుల రూపంలో వసూలు చేశాం. మేము సరిగ్గా ఎలా చేయాలో అలానే చేశాము' అని ట్రంప్ వివరించారు. మోదీ-ట్రంప్ పలు అంశాలపై విస్తృతంగా చర్చలు జరిపారు. 2030 నాటికి ఇరు దేశాల వాణిజ్యం 500 బిలియన్ డాలర్ల దాటించే లక్ష్యంతో మిషన్-500ను ప్రకటించారు. ఇక మోదీ పర్యటన రోజే పరస్పర టారిఫ్‌ల విషయాన్ని ట్రంప్ ముందుగానే తెరపైకి తెచ్చి బలమైన సంకేతాలు పంపారు. 'మూడు అద్భుతమైన వారాలు. ఇప్పటివరకు అత్యుత్తమైనవి కావచ్చు. కానీ, 'నేడు మాత్రం అత్యంత ముఖ్యమైంది. రెసిప్రోకల్ టారిఫ్స్' అంటూ నర్మగర్భ వ్యాఖ్యలను పోస్టు చేశారు. మోదీతో భేటీకి కొద్ది గంటల ముందే.. అన్ని దేశాలపై పరస్పర సుంకాలను అమలు చేస్తూ.. ఫైల్‌పై సంతకం చేశారు.

# బీజేపీ లో ఇమడలేక పోతున్నా

(మొదటి తరువాయి)

పోతున్నానని, అవసరం లేదని క్లారిటీ ఇస్తే ప్రాథమిక సభ్యత్వాన్నీ వదులు కునేందుకు సిద్ధమని వ్యాఖ్యానించారు. గోల్కొండ,గోషామహల్ జిల్లా బీజేపీ అధ్యక్ష పదవిని తాను సూచించిన బీసీ నాయకుడికి కాకుండా ఎంఐఎం లీడర్ల వెంట తిరిగే వ్యక్తికి ఇచ్చారంటూ మండిపడ్డారు. '2014లో భారతీయ జనతా పార్టీలో నేను చేరినప్పటి నుంచి వేధింపులు భరిస్తున్నా.. ఇక నా వల్ల కావడం లేదు.. పార్టీకి నా అవసరం లేదు.. వెళ్లిపో అని అంటే ఇప్పటికిప్పుడే వెళ్లిపోవడానికి సిద్ధం.. గోల్కొండ జిల్లా అధ్యక్ష పదవి ఎస్సీ లేదా బీసీకి ఇవ్వాలని నేను సూచించాను.. కానీ, ఎంఐఎంతో సంబంధాలు కొనసాగించే వ్యక్తిని నియమించారు. ఇదేంటని పార్టీకి చెందిన కీలక నేతకు ఫోన్ చేసి అడిగితే ఆ విషయం తనకు తెలియదని సమాధానం చెప్పారు.. ఆ జవాబుతో నా వెనుక జరుగుతున్న కుట్ర కోణం బయట పడింది. నేను ఇప్పటి వరకు బీఆర్ఎస్, ఎంఐఎం, కాంగ్రెస్‌లతోనే పోరాటం చేస్తూ వచ్చాను. కానీ, సొంత పార్టీలోనూ యుద్ధం చేయాల్సిన పరిస్థితి ఎదుర్కోవడం దురదృష్టకరం.. జిల్లా అధ్యక్ష పదవి అనేది పార్టీ ఎమ్మెల్యే, ఎంపీ సూచించిన వ్యక్తికి ఇవ్వడం ప్రతిచోటా జరుగుతుంది. కానీ, ఇక్కడ నా సూచన ఎందుకు పక్కన పెట్టాల్సి వచ్చింది. దీనిపై సంజాయిషీ ఇవ్వాలి. వెంటనే అధ్యక్షుడిని మార్చాలి. జీవితంలో నేను ధర్మ ప్రచారం, ధర్మ యుద్ధం నేర్చుకున్నా. ప్రస్తుతం పార్టీలో కొందరిలా బ్రోకరిజం నేను నేర్చుకోలేదు. వాళ్ల కారణంగా ఈ రోజు పార్టీ వెనుకబడింది. రాష్ట్రంలో ఎప్పుడో బీజేపీ ప్రభుత్వం రావాలి. కానీ ఇలాంటి రిటైరైన వ్యక్తులు ఉంటే బీజేపీ ఎప్పటికీ అధికారంలోకి రాదు' అంటూ వ్యాఖ్యానించారు. రాజాసింగ్ కామెంట్స్ బీజేపీలో హాట్ టాపిక్ గా మారాయి. బీజేపీ ఇటీవలే 19 జిల్లాలకు అధ్యక్షులను ప్రకటించిన విషయం తెలిసిందే. తాజాగా మరో నాలుగు జిల్లాలకు ప్రెసిడెంట్లను ప్రకటించింది. గోల్కొండ గోషామహల్ జిల్లా అధ్యక్షుడిగా ఉమా మహేంద్ర, సంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలిగా సీ గోదావరి, యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడిగా ఊటుకూరు అశోక్ గౌడ్, మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడిగా వల్లభు వెంకటేశ్వర్లు పేర్లను కేటాయించింది. గోల్కొండ జిల్లా అధ్యక్షుడిగా ఉమామహేంద్రను నియమించడంపై రాజాసింగ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే అధ్యక్షుడిని మార్చాలని డిమాండ్ చేస్తున్నారు.

# డబుల్ ఇంజన్ సర్కార్‌తోనే తెలంగాణకు మేలు

(మొదటి తరువాయి)

కాంగ్రెస్ పార్టీ అధికార దుర్వినియోగానికి పాల్పడుతోందని మండిపడ్డారు. 'రాష్ట్రంలో మార్పు రాలేదు... మారింది సీఎం, పార్టీ జెండా మాత్రమే.. పరిపాలన మాత్రం అలానే ఉందని అన్నారు. బీజేపీ మాత్రమే మూడు ఎమ్మెల్సీ స్థానాల్లో పోటీ చేస్తుందని తెలిపారు. బీజేపీ అభ్యర్థులు గెలిస్తే ప్రశ్నించే గొంతుకగా శాసనమండలిలో ఉంటారన్నారు. బీఆర్ఎస్ పార్టీ శాసనమండలిని నిర్వీర్యం చేసిందని వ్యాఖ్యలు చేశారు. అసలు శాసనమండలి ఉందా లేదా అన్న అనుమానం కలిగేటట్టు బీఆర్ఎస్ వ్యవహరించిందన్నారు. హైదరాబాద్‌లో నిరుద్యోగుల వద్దకు వచ్చి రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి జాబ్ క్యాలెండర్ ప్రకటిస్తామని హామీ ఇచ్చారని గుర్తుచేశారు. కేంద్రం పీఆర్సీ ప్రకటించినా రాష్టంలో మాత్రం ఇప్పటి వరకు ప్రకటించలేదన్నారు. రాబోయే రోజైల్లో కొత్త ఇంటర్నేషనల్ స్కూల్ మాట దేవుడేరుగు ఉన్న స్కూళ్లకు రంగులు వేయలేని పరిస్థితి తెలంగాణలో ఉందన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని కాంగ్రెస్, బీఆర్ఎస్ దెబ్బతీశాయని దుయ్యబట్టారు. కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ, వరంగల్ మెగా టెక్స్ టైల్ పార్క్, కరీంనగర్ యూరియా ఫ్యాక్టరీ, ఎన్‌టీపీసీలో విద్యుత్ ఉత్పత్తి అంతా బీజేపీ హయాం లోనే జరిగిందని తెలిపారు. రైతులకు సబ్సిడీతో ఎరువులు అందిస్తున్నది మోడీ ప్రభుత్వమని స్పష్టం చేశారు. ల్గ÷తులకు గిట్టుబాటు ధర కల్పించింది మోడీ అని అన్నారు. 2014లో మోడీ ప్రధాని కాక ముందు 3 వేల కోట్లతో ధాన్యం కొనుగోలు చేస్తే ఇప్పుడు 26 వేల కోట్లతో తెలంగాణ రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేస్తున్నామన్నారు. 'కేంద్రం ఏం చేసింది అంటూ మాట్లాడుతున్నారు. కేసీఆర్, రేవంత్ కలిసి వస్తే రండి. పదేళ్ళలో మోడీ ప్రభుత్వం ఏం చేసిందో చూపిస్తాం. గ్రామ పంచాయితీలకు రాష్టం నుంచి ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదు. హరీష్ రావు, కేటీఆర్ కేంద్రం ఇచ్చిన నిధులపై చర్చకు సిద్ధమా' అంటూ సవాల్ విసిరారు. రామగుండం ఎరువుల ఫ్యాక్టరీకి ప్రధాని మోడీ వస్తే కేసీఆర్ ఫామ్ హౌస్‌లో పడుకున్నారని మండిపడ్డారు. రాబోవు అన్ని ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి గుండు సున్నా మాత్రమే వస్తుందన్నారు. కర్ణాటక, తెలంగాణ, హిమాచల్ ప్రదేశ్‌లో ఎన్నికలు ఎప్పుడు వచ్చినా కాంగ్రెస్ పార్టీ ఓటమి ఖాయమన్నారు. తెలంగాణలో అధికారంలో వచ్చేది డబుల్ ఇంజన్ సర్కార్ మాత్రమే అంటూ కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. సంగారెడ్డి జిల్లా కేంద్రంలో పట్టభద్రుల ఎన్నికల నేపథ్యంలో స్థానిక ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కిషన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోడీ చేసిన అభివృద్ధి కార్యక్రమాలను మీడియాకి వివరించారు. ఉమ్మడి నాలుగు జిల్లాల్లో జరుగుతున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి అంజిరెడ్డి గారికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. బీజేపీ అభ్యర్థిని గెలిపిస్తే కాంగ్రెస్ అరాచకాలను మండలిలో ప్రస్తావించి ఎండగడతాం అన్నారు. సమస్యల పరిష్కారం కోసం పాటు పడతారని అన్నారు. మీడియా సమావేశంలో మెదక్ పార్లమెంట్ సభ్యులు రఘునందన్ రావు గారు, ఓఒఅ అభ్యర్థులు చిన్నమైల్ అంజిరెడ్డి, మల్కా కొమురయ్య, జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి, రాజేశ్వర్ రావు దేశ్ పాండే, బీజేపీ నాయకులు పాల్గొన్నారు. తెలంగాణలో గ్రాడ్యుయేట్, టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికలు జరగనున్న విషయం తెలిసిందే. కాగా ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించిన కీలక ఘట్టం నిన్నటితో ముగిసింది. కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్, మెదక్ పట్టభద్రులు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రక్రియలో నామినేషన్ల ఉపసంహరణ ఘట్టం ముగిసింది. ఈ నెల 27న పోలింగ్ జరుగనున్నది. మార్చి 3న ఓట్ల లెక్కింపు చేపట్టి ఫలితాలను ప్రకటించనున్నారు. ఇక ఈ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా కాంగ్రెస్, బీజేపీలు వ్యూహాలు రచిస్తున్నాయి. ఈ నేపథ్యంలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు.

## గుమ్మడిదలను మరో లగచర్ల చేయొద్దు

(మొదటి తరువాయి)

తీరుపై హరీష్ రావు మండిపడ్డారు. జీహెచ్ఎంసీ డంప్‌యార్డ్ ఏర్పాటును వ్యతిరేకిస్తూ శుక్రవారం గుమ్మడిదలలో గత కొన్ని రోజులుగా స్థానికులు చేస్తున్న ఆందోళనకు మాజీ మంత్రి మద్దతు తెలుపుతూ.. సంఘీభావంగా నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. డంపింగ్ యార్డు తెచ్చి మా నెత్తిన వేయకండి అంటే మొండిగా వ్యవహరిస్తున్నదని మండిపడ్డారు. పర్యావరణం దెబ్బతింటదని, నర్సాపుర్ చెరువు కలుషితం అవుతుందని.. ప్రజల ఆరోగ్యాలు దెబ్బతింటాయనే వద్దు అంటే పట్టించుకోవడం లేదన్నారు. ఇక్కడి ప్రజల కోరిక మేరకు గతంలోనే ఈ పనులను ఆపామని చెప్పుకొచ్చారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం మొండిగా వెళ్తోందన్నారు. రేవంత్ రెడ్డి ఎమ్జ్ఞ్గ÷న్సీ లెక్క చేస్తున్నారని విమర్శించారు. వందల మందిని ఎత్తుకొని పోయి పోలీసు స్టేషన్లలో పెడుతున్నారని.. రాత్రికి రాత్రి పనులు చేసి డంపింగ్ యార్డు ఏర్పాటు చేసే కుట్ర చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజల అభిప్రాయాలను పక్కనబెట్టి దుర్మార్గంగా ప్రవర్తించడం సరికాదన్నారు. గుమ్మడిదల రైతులు అందరికీ ఆదర్శమని.. బంగారం వంటి పంటలు పండిస్తారని తెలిపారు. తక్షణమే డంపు యార్డు రద్దు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రేవంత్ రెడ్డి వచ్చాక లగచర్ల బూములు గుంజుకున్నారని..న్యాల్కల్‌లో పచ్చటి పొలాలు గుంజుకునే ప్రయత్నం చేశారని ఆరోపించారు. గుమ్మడిదలను మరో లగచర్ల చేయకండని రేవంత్ రెడ్డిని హెచ్చరిస్తున్నామన్నారు. ఇందిరమ్మ రాజ్యం అన్నారని.. ఇందిరమ్మ కాలం నాటి ఎమ్జ్ఞ్గ÷న్సీని తలపిస్తున్నారని వ్యాఖ్యలు చేశారు. ఊళ్లలో మంది ఎంత మంది ఉంటే అంత మంది పోలీసులను పెట్టారని.. ఓట్లేసిన పాపానికి ప్రజలను మోసం చేశారంటూ మండిపడ్డారు.

## పెద్దగట్టు జాతరకు రంగం సిద్ధం

(మొదటి తరువాయి)

ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు.సూర్యాపేట జిల్లా పెద్దగట్టులో లింగమంతులస్వామి జాతర పనుల్లో అధికారులు నిమగ్నమయ్యారు. ఈ జాతరకు 20 లక్షల మందికిపైగా భక్తులు రానున్నారు. రూ.5 కోట్లతో రహదారుల మరమ్మతులు, గుట్టపై నుంచి వచ్చే మురుగునీరు వెళ్లేందుకు డ్రైనేజీల పనులు చేపట్టారు.. గుట్టపై చలువ పందిళ్లు ఏర్పాటు చేస్తున్నారు. 21 శాఖల జిల్లా అధికారుల కోసం గుట్ట కింద పందిళ్లతో ప్రత్యేక గదులను ఏర్పాటు చేస్తున్నారు. ఇక్కడికి వచ్చే ప్రముఖుల కోసం అతిథి గృహాన్ని సిద్ధం చేశారు. గుట్టపై ఎక్కడపడితే అక్కడ జంతుబలి చేయకుండా ప్రత్యేకంగా షెడ్డును నిర్మించారు. గుట్టపై జంతువుల రక్తాన్ని శుభ్రంచేసే యంత్రాన్ని సిద్ధం చేశారు. ప్రమాదకరంగా ఉన్న చెరువుకట్టకు కర్రలతో ఫెన్సింగ్ ఏర్పాటు చేశారు. తలనీలాలు సమర్పించిన భక్తులు స్నానం చేసేందుకు గుట్ట కింద కోనేరుతోపాటు గుట్టపైన షవర్లు ఏర్పాటు చేస్తున్నారు. ప్రస్తుతం ఉన్న శాశ్వత మరుగుదొడ్లతోపాటు తాత్కాలిక మరుగుదొడ్లు నిర్మిస్తున్నారు. ప్రధానంగా పారిశుధ్యం, తాగునీటికి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు చర్యలు చేపట్టారు. పెద్దగట్టు జాతర సందర్భంగా ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా జిల్లా పోలీసులు పటిష్ట చర్యలు తీసుకున్నారు. ఈనెల16న జాతర ప్రారంభం కానుండగా 16,17,18 తేదీల్లో హైదరాబాద్ - విజయవాడ 65వ జాతీయ రహదారిపై నుంచి వెళ్లే వాహనాలను నార్కెట్ పల్లి మీదుగా దారి మళ్లించనున్నారు. జాతరకు వచ్చే భక్తుల కోసం పోలీసులు నాలుగు చోట్ల ప్రత్యేక పార్కింగ్ స్థలాలను ఏర్పాటు చేశారు. వాహనాల పార్కింగ్‌కోసం మొత్తం 25 ఎకరాలు సేకరించి చదును చేస్తున్నారు. సూర్యాపేట మీదుగా పెద్దగట్టు జాతరకు వచ్చే భక్తుల వాహనాలు హైదరాబాద్ -విజయవాడ జాతీయ రహదారిపై ఉన్న హెచ్‌పీ పెట్రోల్ బంక్ నుంచి రామకోటి తండాకు వెళ్లే మార్గంలో పార్కింగ్ ఏర్పాటు చేశారు. గరిడేపల్లి, పెన్‌పహాడ్ నుంచి దురాజ్‌పల్లి నుంచి వచ్చే భక్తుల వాహనాలను పాత కలెక్టరేట్ కార్యాలయం వెనుక కేటాయించిన స్థలంలో పార్కింగ్ కు ఏర్పాటు చేశారు. జాతరకు వచ్చే వీఐపీ వాహనాలను పెద్దగట్టు తూర్పు మెట్లకు ఎదురుగా ఉన్న స్థలంలో పార్కింగ్‌కు ఏర్పాటు చేశారు.

## స్థానిక ఎన్నికలే లక్ష్యంగా రాజకీయాలు

(మొదటి తరువాయి)

ఇందులో అన్ని పార్టీలది బిసి దారి కావడం గుర్తించాలి. దీంతో రాష్ట్రంలో రాజకీయాలు రసవత్తరంగా మారుతున్నాయి. అన్ని పార్టీలు ప్రధానంగా బీసీ, వర్గీకరణ అంశాలపై దృష్టి పెడుతున్నాయి. రాష్ట్రమంతా కులగణన చుట్టే రాజకీయాలు తిరుగుతున్నాయి. కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన సర్వే తప్పులతడకగా మారిందని బిజెపి, బిఆర్ఎస్‌లు విమర్శిస్తున్నాయి. ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న కూడా ఇదే అభిప్రాయంతో ఉన్నారు. ఆయన మొత్తం బిసి గళాన్ని ఎత్తుకున్నారు. బీసీ నేతలు ఆర్. కృష్ణయ్య.. ఎమ్మెల్సీలు కల్వకుంట్ల కవిత, తీన్మార్ మల్లన్న కూడా బీసీ జపం చేస్తున్నారు. బీసీ ఓటర్లను ఆకర్షించడమే లక్ష్యంగా ఎత్తుగడలు వేస్తున్నారు. బీసీల విషయంలో వీరిని ఆయా పార్టీలు వ్యూహాత్మకంగా ముందుకు నడిపిస్తున్నాయా అనే చర్చ రాజకీయ వర్గాల్లో నడుస్తున్నది. ఎమ్మెల్సీ కవిత బిసి నినాదంతో రాష్ట్రంలో పర్యటనలు చేస్తున్నారు. బిసిలపై కాంగ్రెస్‌కు చిత్తశుద్ధి లేదని ఎలుగెత్తుతున్నారు. అందుకే స్థానిక ఎన్నికల్లో 'బీసీ' అంశమే ప్రధాన ఎజెండాగా ముందుకెళ్లేందుకు పార్టీలన్నీ వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్నాయి. బీసీల అంశాన్ని కాంగ్రెస్ తనకు అనుకూలంగా మలుచుకుంటే .. బీఆర్ఎస్ మాత్రం అదే అస్త్రాన్ని ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రయోగి స్తున్నది. కుల గణన ప్రక్రియ కాంగ్రెస్‌కు ప్రతికూలంగా చేసేందుకు ఎత్తుకు పై ఎత్తులు వేస్తున్నది. కులగణన అంశంపై బీజేపీ పక్కా ప్రణాళిక ప్రకారం ముందుకు సాగుతున్నది. పార్టీ బలోపేతంతోపాటు రాష్ట్రంలో తమ పార్టీ పాగా వేసేలా వ్యూహాత్మక ఎత్తుగడ వేస్తున్నది. రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి వస్తే బీసీనే సీఎం చేస్తానని ఇప్పటికే ప్రకటించగా.. ఇక రాష్ట్ర అధ్యక్ష పదవిని సైతం బీసీకే ఇచ్చేందుకు కసరత్తు చేస్తున్నట్టు తెలుస్తున్నది. గతంలో బీజేపీ స్టేట్ చీఫ్ గా బీసీ సామాజిక వర్గానికి చెందిన బండి సంజయ్్న÷- నియమించిన విషయాన్ని గుర్తు చేస్తున్నది. త్వరలో ప్రకటించబోయే స్టేట్ చీఫ్ కూడా బీసీ వ్యక్తే అనే సంకేతాలు ఇచ్చింది. కుల గణనపై చర్చలో భాగంగా బీజేపీ ఎమ్మెల్యే పాయల్ శంకర్ కూడా బీసీ జనాభాను తక్కువ చేసి చూపించిందని ఆరోపించారు. దీంతో బీసీల నుంచి మద్దతు లభిస్తుందని ఆ పార్టీ భావిస్తున్నది. పార్టీ లైన్‌కు భిన్నంగా బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత బీసీ అంశాన్ని ఎత్తుకున్నారు. ఏడాది క్రితమే యునైటెడ్ ఫూలే ఫ్రంట్ ఏర్పాటు చేసి బీసీ సంఘాలను ఏకం చేసే ప్రయత్నం చేశారు. తరచూ వారితో సమావేశమవుతూ కాంగ్రెస్ 42శాతం హామీపై ఒత్తిడి తేవాలని దిశానిర్దేశర చేశారు. బీసీ సంఘాలతో పలుమార్లు భేటీ అయ్యారు.

## తెలుగు పంచాంగం 15/2/2025, శనివారం

సమయ సమాచారం:
సూర్యోదయం: ఉదయం 6:46
సూర్యాస్తమయం: సాయంత్రం 6:14
తిథి:
కృష్ణ పక్ష తదియ
ప్రారంభం: ఫిబ్రవరి 14 రాత్రి 9:52
ముగింపు: ఫిబ్రవరి 15 రాత్రి 11:52
నక్షత్రం:
ఉత్తర ఫల్గుని
ప్రారంభం: ఫిబ్రవరి 14 రాత్రి 11:09
ముగింపు: ఫిబ్రవరి 16 ఉదయం 1:39
శుభ సమయాలు:
అమృతకాలం: సాయంత్రం 5:42 నుండి రాత్రి 7:28 వరకు
అభిజిత్ ముహూర్తం: మధ్యాహ్నం 12:07 నుండి 12:53 వరకు
అశుభ సమయాలు:
రాహుకాలం: ఉదయం 9:38 నుండి 11:04 వరకు
యమగండం: మధ్యాహ్నం 1:56 నుండి 3:22 వరకు
దుర్ముహూర్తం: ఉదయం 8:18 నుండి 9:03 వరకు
వర్జ్యం: ఉదయం 7:06 నుండి 8:52 వరకు
పండితుల సూచన:
శనివారం రోజున శని దేవుని పూజ చేయడం శ్రేయస్కరం. శని దోష నివారణకు శని మంత్ర జపం, నల్ల వస్త్రాల దానం చేయడం మంచిది.

# సంపాదకీయం

## ధ్యానం -ఒత్తిడికి పరిష్కారం, ప్రశాంత జీవనానికి మార్గదర్శి

నేటి ఆధునిక ప్రపంచంలో ఒత్తిడి, ఆందోళన, భయాందోళనలు మన జీవితంలో విడదీయరాని భాగాలుగా మారాయి. రోజువారీ కష్టాలు, పని ఒత్తిడి, కుటుంబ బాధ్యతలుఈ అన్నీ కలసి మన ఆరోగ్యాన్ని, మానసిక స్థైర్యాన్ని నశింపజేస్తున్నాయి. అయితే, మనస్సుకు విశ్రాంతిని, జీవితానికి కొత్త ఉత్సాహాన్ని అందించే ఒక అద్భుత సాధనం ఉందిఅదే ధ్యానం.

**ధ్యానం ఎందుకు అవసరం?**

ఎవరినైనా ప్రశ్నించండి“శాంతియుతమైన జీవితాన్ని ఎలా గడపాలి?” అని. చాలా మందికి సమాధానం తెలియదు. దానికితోడు, “నా దగ్గర ధ్యానం చేయడానికి సమయం లేదు” అనే సమాధానం చెప్పేవారు ఎక్కువ. కానీ, ఒక్కసారి ఆలోచించండి. మీరు భోజనం కోసం, నిద్ర కోసం, పని కోసం సమయం కేటాయిస్తారు కదా? మరి, మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపర్చుకోవడానికి రోజుకు 15 నిమిషాలు కూడా కేటాయించలేరా?

### ధ్యానం వల్ల కలిగే అద్భుత ప్రయోజనాలు

1. మనస్సుకు ప్రశాంతత: నిరంతరం పరుగులు తీసే మనసును కాసేపు నిలిపి, సానుకూల ఆలోచనలను పెంచుతుంది.
2. శారీరక ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది: అధిక రక్తపోటు, మధుమేహం, నిద్రలేమి వంటి సమస్యలకు ఇది సహజ చికిత్స.
3. సానుకూల దృక్పథాన్ని పెంచుతుంది: ధ్యానం చేయడం ద్వారా మనలోని నెగటివ్ ఆలోచనలను తొలగించుకోవచ్చు.
4. సామాజిక సంబంధాలను మెరుగుపరుస్తుంది: మనసు ప్రశాంతంగా ఉంటే, కుటుంబంలో, ఉద్యోగంలో మధురమైన సంబంధాలను కలిగి ఉంటాం.
5. సమాజ మార్పుకు దారి తీస్తుంది: ఒక వ్యక్తి ప్రశాంతంగా ఉంటే, చుట్టూ ఉన్న సమాజంలో కూడా శాంతి నెలకొంటుంది.

### ధ్యానం ఎలా చేయాలి?

-నిశ్శబ్ద ప్రదేశాన్ని ఎంచుకోండి: ఎవరూ డిస్టర్బ్ చేయని స్థలంలో కూర్చోండి.
-శరీరాన్ని సడలించండి: అనవసరమైన శరీరబరువు లేకుండా సౌకర్యంగా కూర్చోవాలి.
-శ్వాసపై దృష్టి కేంద్రీకరించండి: గమనించండి, మీ శ్వాసలో మార్పులు ఎలా జరుగుతున్నాయో.
-నెమ్మదిగా మొదలుపెట్టండి: ప్రారంభంలో 5-10 నిమిషాలు మాత్రమే ధ్యానం చేయండి. క్రమంగా దానిని పెంచండి.



- చెరుకు జంగయ్య గౌడ్
సబ్- ఎడిటర్

**సమాజంలో మార్పు తీసుకురావాలంటే**

మనసులో ప్రశాంతత పెరిగితే, మన కుటుంబం, సమాజం కూడా ప్రశాంతంగా మారుతుంది. మనిషి నేరప్రవర్తనకు గురయ్యే ప్రధాన కారణం తన అంతర్గత మానసిక స్థితి. ధ్యానం అలవాటు చేసుకున్నా, పిల్లలకు అలవాటు పెట్టినా, అది ఒక పెద్ద మార్పుకు నాంది కానుంది.

**మతం, ఆధ్యాత్మికత, ధ్యానం**

హిందూమతం, బౌద్ధం, సిక్కిజం లాంటి అనేక సంప్రదాయాలు ధ్యానాన్ని ఒక ఆధ్యాత్మిక సాధనంగా భావిస్తాయి. ఇస్లాం, క్రైస్తవ మతాల్లో కూడా ప్రార్థన ద్వారా ధ్యానానికి ప్రాముఖ్యత ఉంటుంది. ప్రపంచంలోని అన్ని మతాల మూలసారమే శాంతి, ప్రేమ, సహనం.

**ముగింపు**

జీవితాన్ని ఆనందమయం, ప్రశాంతంగా మార్చుకోవాలంటే ధ్యానం అనే సాధనాన్ని అలవాటు చేసుకోవడం ఒక్కటే మార్గం. మన ఆలోచనల్ని నియంత్రించగలిగితేనే, మన జీవితాన్ని నియంత్రించగలుగుతాం. రోజుకు కనీసం 15 నిమిషాలు ధ్యానించండి, మిగతా 23 గంటలు ప్రశాంతంగా గడుపండి.

**మన మార్పే సమాజ మార్పు!**

నేటి నుంచే ధ్యానాన్ని మీ జీవితం లో భాగం చేసుకోండి.

# విద్యార్థులు సమాజసేవలో భాగస్వాములు కావాలి

## -న్యూ పవర్ కుంగ్ ఫు అకాడమీ కోచ్ అహ్మద్ ఖాన్




**ఆమనగల్లు, ఫిబ్రవరి 14 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

విద్యార్థులు సమాజసేవలో పాల్గొనాలని న్యూ పవర్ కుంగ్ ఫు అకాడమీ కోచ్ అహ్మద్ ఖాన్ (బ్రూస్ లీ) కోరారు. 2019 ఫిబ్రవరి 14న పుల్వామా ప్రాంతంలో దేశం కోసం ప్రాణాలు కోల్పోయిన ఆర్మీ సైనికులకు శుక్రవారం పట్టణంలోని సత్యనారాయణ దేవాలయం వద్ద విద్యార్థులతో కలిసి అమరజవాన్లకు నివాళు లు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 2019 ఫిబ్రవరి 14న పుల్వామా అనే ఊరిలో ఉగ్రవాదులు జరిపిన దాడిలో 40 మంది సైనికులు మరణించారని తెలిపారు. విద్యార్థులు చదువుతో పాటు దేశానికి రక్షణగా ఉంటూ సేవ చేస్తున్న ఆర్మీ సైనికులను గుర్తు పెట్టుకుని, కచ్చితంగా నివాళులు అర్పించడమే కాకుండా, మన బాధ్యతగా గుర్తించాలని సూచించారు. అప్పుడప్పుడు ఇలాంటి వాటిని గుర్తుంచుకుంటూ కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, కోచ్, తదితరులు పాల్గొన్నారు.

# కోల్డ్‌స్టోరేజీని ప్రారంభించిన

## -ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి





**ఇబ్రహీపట్నం,ఫిబ్రవరి 14(నీలగిరి ఎక్స్ ప్రెస్)**

రైతులు పంట ఉత్పత్తులను కోల్డ్ స్టోరేజీలో నిల్వ ఉంచుకుని, అధిక డిమాండ్, ధరలు ఉన్నప్పుడు విక్రయించి లాభం పొందవచ్చని ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి . అన్నారు. తుర్క యాంజాల్ రైతు సేవా సహకార సంఘం ఎఫ్ఎస్సీఎస్ వారు (కోహెడ ఫ్రూట్ మార్కెట్ ఆవరణలో) 3 కోట్ల 25 లక్షల వ్యయం తో నిర్మించిన రెండు 5000 మెట్రిక్ టన్నుల కెపాసిటీ గల గోదాములు,1500 మెట్రిక్ టన్నుల కెపాసిటీ గల కోల్డ్ స్టోరేజీ ని ముఖ్య అతిధిగా హాజరై ప్రారంభించిన ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి . ఈ కార్యక్రమం లో డీసీసీబీ చైర్మన్ కొత్త కుర్మ సత్తయ్య , గడ్డి అన్నారం మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధు సూదన్ రెడ్డి . ఈ కార్యక్రమం లో ఎఫ్ఎస్సీఎస్ డైరెక్టర్ లు,మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, రైతులు పాల్గొన్నారు.

# సగర శంఖారావం సభకు వేలాదిగా తరలి రండి



**కల్వకుర్తి, ఫిబ్రవరి 14 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

ఈ నెల 16న ఆదివారం రోజున కల్వకుర్తి పట్టణంలో జరగనున్న సగర (ఉప్పర) శంఖారావం సభకు ప్రతి గ్రామం నుంచి వేలాదిగా తరలి రావాలని కల్వకుర్తి మండల అధ్యక్షులు వావిలాల సురేష్ పిలుపునిచ్చారు. సగరులు మన దేశంలోని నగరాలను, రోడ్లను నిర్మించి ఆధునిక భారతావనికి ఆద్యులై, బావులు, చెరువులు తొవ్వి, ప్రాజెక్ట్‌లు మరియు కాలువలు నిర్మించి వ్యవసాయ ఉత్పత్తిని పెంచడం ద్వారా పౌర ఇంజినీర్లుగా ఈ దేశ నాగరికత నిర్మాణంలో మరియు ఆర్థిక అభివృద్ధిలో కీలక పాత్ర పోషించారు. అలాంటి వాటాదారులైన సగరులు నేటికి ఉపాధి కోసం దేశమంతటా తిరిగే సంచార కులంగా ఎందుకు మారారన్న దాని వెనుక మనకు నాణ్యమైన విద్య అందకపోవటం, మన కుల వృత్తి నిర్మాణ రంగాన్ని అగ్రకుల వ్యాపారులు ఆక్రమించడం, సామాజిక మరియు ఆర్థిక భాగస్వామ్యం దక్కకపోవడం వంటి కారణాలు ఉన్నాయి. సగర శంఖారావం సభలో పాల్గొని సామాజిక, ఆర్థిక, రాజకీయ భాగస్వామ్యానికి కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలపై డిమాండ్లు చేయాలని సగర బంధు మిత్రులను వావిలాల సురేష్ పిలుపునిచ్చారు. సగర బంధువులు, మిత్రులు వేలాదిగా తరలి రావాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో వావిలాల హరికృష్ణ, వావిలాల శ్రీను, రొట్టె రాజు, కల్లెపల్లి జంగయ్య, వావిలాల యాదగిరి, భరత్, షెగురి నరేష్, అరుణ్ మరియు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నాగరి ప్రీతంను మర్యాదపూర్వకంగా కలిసిన మాడుగుల నాయకులు



**హైదరాబాద్, ఫిబ్రవరి 14 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

హైదరాబాద్ పట్టణ కేంద్రంలో రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నాగరి ప్రీతంను రంగారెడ్డి జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు పాడి పెంటయ్య, మాడుగుల మండల ఎస్సీ సెల్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఏర్పుల స్వామి బిక్కయ్య మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో యాచారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మస్కు నరసింహ, రేవంత్ రెడ్డి మిత్రమండలి అధ్యక్షుడు జింకల భాస్కర్, ఏర్పుల మల్లికార్జున్, ఏర్పుల రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# పుట్టిన రోజు వేడుకలో పాల్గొన్నమాజీ మంత్రి



**వనపర్తి, ఫిబ్రవరి 14(నీలగిరి ఎక్స్ ప్రెస్) :**

వనపర్తి గంజ్ టెంపుల్ రోడ్డు లో ఉన్న శ్రినికబ్యాంక్విట్ హాల్ లో వనపర్తి మండలం నాచహల్లి గ్రామానికి చెందిన చరణ్ తేజ , అఖిల కుమార్తె చాన్వి పుట్టిన రోజు వేడుకలకుమాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డిహాజరై చిన్నారిని ఆశీర్వదించారు . అయన వెంట నందిమల్ల అశోక్,చిట్యాల రాము, మంద రాము, మనోహర్, వెంకటేష్ సాగర్,వస్రాల రమేష్ వస్రాల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## రంగారెడ్డి జిల్లా కోర్టు జడ్జి పై దాడికి నిరసనగా కోర్టు విధులను బహిష్కరించిన ఆమనగల్లు బార్ అసోసియేషన్




**ఆమనగల్లు, ఫిబ్రవరి 14 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

రంగారెడ్డి జిల్లా కోర్టు జడ్జి పై జరిగిన దాడికి నిరసనగా ఆమనగల్లు కోర్టు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కోర్టు విధులను బహిష్కరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మల్లేపల్లి జగన్, ప్రధాన కార్యదర్శి దుడ్డు ఆంజనేయులు యాదవ్, న్యాయవాదులు అండేకర్ యాదిలాల్, రామకృష్ణ, శేఖర్, మధు సర్దార్, శేఖర్, జగన్, శిరీష్, బిక్య శ్రీను తదితరులు పాల్గొన్నారు. నిరసన సందర్భంగా న్యాయవాదులు జడ్జిపై జరిగిన దాడిని తీవ్రంగా ఖండించారు. కోర్టు విధులను బహిష్కరించి నిరసన ద్వారా తమ అభ్యంతరాలను తెలియజేశారు.

## డీసీసీబీ బ్యాంకు ప్రధాన కార్యాలయ నూతన భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన

### - ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి



**ఇబ్రహీంపట్నం ఫిబ్రవరి 14 ( నీలగిరి ఎక్స్ ప్రెస్ )**

ఆదిబట్ల మున్సిపాలిటీ పరిధిలో ఉమ్మడి రంగారెడ్డి జిల్లా డీసీసీబీ బ్యాంకు ప్రధాన కార్యాలయ నూతన భవన నిర్మాణ పనులను ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించిన ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి . ఈ కార్యక్రమం లో తాండూర్ ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి , డీసీసీబీ చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్య నియోజకవర్గం లోని పలు పిఎసీఎస్ ల చైర్మన్ లు, డైరెక్టర్ లు, మాజీ ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పి.సి తండాలో వైభవంగా యాపరాల హనుమాన్ జాతర



**మంచాల, ఫిబ్రవరి 14 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

పి.సి తండాలో భక్తిశ్రద్ధలతో నిర్వహించిన యాపరాల హనుమాన్ జాతర భక్తులను ఆకట్టుకుంది. హనుమాన్ స్వామి దర్శనంతో భక్తులు విశేషంగా పాల్గొన్నారు. జాతర సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక పూజలు, హారతులు భక్తులకు సంతోషం కలిగించాయి. కబడ్డి పోటీలు జాతరలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. బీజేపీ సీనియర్ నాయకుడు గంట నరసింహారెడ్డి రెండవ బహుమతిగా 11 వేల రూపాయలు స్పాన్సర్ చేసి, ఈ మొత్తాన్ని నిర్వాహకులు బద్దు నాయక్, ఆలయ కమిటీ చైర్మన్ కు అందజేశారు. కార్యక్రమంలో బీజేపీ మంచాల మండల అధ్యక్షుడు నూకంరాజు ముదిరాజు, బీజేపీ సీనియర్ నాయకులు కొంగర శేఖర్ రెడ్డి, పెద్దిరెడ్డి యాదగిరి రెడ్డి, లచ్చ కృష్ణారెడ్డి, గుడ్డి మల్లి వెంకటేష్ ముదిరాజు, కావలి దర్శన్ ముదిరాజు, సంపత్ రెడ్డి, గోగిరెడ్డి జ్ఞానేశ్వర్ రెడ్డి, ఘంట కరుణాకర్ రెడ్డి, పి.సి తండా బీజేపీ యువ నాయకులు సురేష్, శ్రీను తదితరులు పాల్గొన్నారు. జాతర సందర్భంగా ఆలయ పరిసరాల్లో సందడి నెలకొంది. భక్తుల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. హనుమాన్ స్వామి కృపతో జాతర మరింత వైభవంగా సాగాలని భక్తులు ఆకాంక్షించారు.


## కొందుర్గు నూతన ఎస్సై రవీందర్ నాయక్ ను కలిసి శుభాకాంక్షలు తెలిపిన కొందుర్గు బిజెపి నాయకులు



**కొందుర్గు, ఫిబ్రవరి 14(నీలగిరి ఎక్స్ ప్రెస్)**

కొందుర్గు మండలానికి నూతనంగా విచ్చేసిన సబ్ ఇన్స్పెక్టర్ రవీందర్ నాయక్ ను కొందుర్గు మండల బిజెపి నాయకులు కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శాంతిభద్రతల పరిరక్షణలో తమ పూర్తి సహకారం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు చిట్టెం లక్ష్మీకాంతరెడ్డి, సీనియర్ నాయకులు లక్ష్మయ్య గౌడ్, కిసాన్ మోర్చా జిల్లా అధికార ప్రతినిధి శివారెడ్డి, కొమరబండ శ్రీశైలం, సున్నాల అంజయ్య, బోయ అశోక్, కారుకొండ సుధాకర్, గడ్డమీది రవి, ఎర్ర రవి, సందీప్, నరసింహారెడ్డి, నర్సింలు తదితరులు పాల్గొన్నారు..

## జ్ఞాన సరస్వతి ఆలయ అభివృద్ధికి విరాళం ఇచ్చిన శ్రీలత



**యాచారం,ఫిబ్రవరి 14 ( నీలగిరి ఎక్స్ ప్రెస్ )**

యాచారం మండల పరిధిలో నందివనపర్తి గ్రామానికి చెందిన భూపతి శ్రీలత తనకు ఉద్యోగం వస్తే గ్రామంలో కొలువుదీరిన జ్ఞాన సరస్వతి అమ్మవారికి మొదటి నెల జీతం ఇస్తానని అమ్మవారిని మొక్కుకున్న శ్రీలత తనకు ఉద్యోగం రావడంతో మొదటి నెల జీతం జ్ఞాన సరస్వతి దేవాలయం అభివృద్ధికి ఆలయ ఫౌండర్ సదా వెంక రెడ్డికి అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో శ్రీలతను ఘనంగా సన్మానించారు.

## పాఠకులకు గమనిక:




మీరు ఎదుర్కొంటున్న సమస్యలను వివరణాత్మకంగా మాకు తెలియజేయండి. ప్రభుత్వ అధికారుల మరియు ప్రజల మధ్య వారధిగా నిలిచి, మా ప్రత్యేక విలేకరుల బృందం సంబంధిత అధికారులను సంప్రదించి, పరిష్కారం కోసం కృషి చేస్తుంది.

మమ్మల్ని సంప్రదించడానికి:

ఇమెయిల్: neelagiriexpress@gmail.com

సంప్రదింపు నెంబర్: 9705770909

మీ ప్రతిభావంతమైన భాగస్వామ్యంతో సమాజానికి మంచి మార్పు తీసుకురావడం మా లక్ష్యం.

మీ గొంతుకకు మేమే వేదిక - నీలగిరి ఎక్స్‌ప్రెస్!

# పుల్వామా అమర జవాన్లకు తెలంగాణ యువజన సంఘాల ఐక్యవేదిక ఘన నివాళి



**కడ్తాల్, ఫిబ్రవరి 14 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

2019 ఫిబ్రవరి 14న జమ్ము కాశ్మీర్‌లోని పుల్వామా వద్ద జరిగిన ఉగ్రదాడిలో 40 మంది సీఆర్పీఎఫ్ జవాన్లు వీరమరణం పొందారు. ఈ వీర సైనికులను స్మరించుకుంటూ, తెలంగాణ యువజన సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు అర్పించారు. తెలంగాణ యువజన సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో, తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి ఎర్రోళ్ల రాఘవేందర్ జవాన్లు దేశ రక్షణలో పోషించే పాత్ర అపూర్వమైనదని, శాంతి భద్రత కోసం తమ ప్రాణాలను అర్పించిన అమరవీరుల త్యాగం ఎప్పటికీ మరువలేనిదని పేర్కొన్నారు. అనంతరం అమర జవానుల చిత్రపటానికి పూలమాలలు వేసి, పేదలకు పండ్లు పంచారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి సభ్యులు అయిల్ల శ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బిచ్య నాయక్, బీజేపీ మండల అధ్యక్షుడు దోనోదుల మహేష్, మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ బ్లాక్ ఇంచార్జ్ యాట నర్సింహ, బీఆర్ఎస్ నాయకులు బీక్య నాయక్, రావుల కుమార్ గౌడ్, కాంటేకర్ వెంకటేష్, కొప్పు కృష్ణ, కాలే వెంకటేష్, కావలి కుమార్, నిరంజన్, విజయ నాయక్, యువజన సంఘ నాయకులు, స్థానిక యువకులు తదితరులు పాల్గొన్నారు. దేశ భద్రత కోసం సేవలందిస్తున్న సైనికులకు ప్రజలంతా అండగా ఉండాలని, వారి త్యాగాలను గౌరవించాల్సిన బాధ్యత ప్రతి భారతీయుడిపైనా ఉందని నేతలు పేర్కొన్నారు. “జై జవాన్ - జై కిసాన్” నినాదంతో కార్యక్రమాన్ని ముగించారు.

## హాజిపల్లి గ్రామంలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



**ఫరూఖ్ నగర్, ఫిబ్రవరి 14(నీలగిరి ఎక్స్ ప్రెస్)**

ఫరూఖ్ నగర్ మండలంలోని హాజీపల్లీ గ్రామంలో షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ గారు 15.00 లక్షలతో నిర్మించే సీసీ రోడ్డు మరియు 15 మరియు 5.00 లక్షల తో మహిళా సమాఖ్య భవనం రిపేర్ పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చల్లా శ్రీకాంత్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ బాలరాజు గౌడ్, ఏఈ గోపాల్, గ్రామ పెద్దలు సింగారం సుదర్శన్, గ్రామ మాజీ సర్పంచ్ జంగమ్మ, మహిళా సంఘాల సభ్యులు స్వాతి,చంద్రకళ సింగారం సరళ , అరుణ, సింగారం రాజమణి ,అఖిల, ఎస్.వాణి, కే.నికిత ,ఎస్.లావణ్య, లావణ్య, ఈ సరస్వతి, ఎస్.మౌనిక ,సంధ్య ,భాగ్యలక్ష్మి,మాంగల్య, రాధా,అఖిల, కాంగ్రెస్ నాయకులుసింగారం రాజు, సదుల బాబు, నవీన్ సదుల రామప్ప,విష్ణు, గ్రామ పెద్దలు మల్లయ్య, చించెట్టి కుమార్, చించెట్టి చెన్నయ్య, శేఖర్, సత్యం మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు..

## నూతన దంపతులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

**చెన్నారావుపేట ఫిబ్రవరి 14 ( నీలగిరి ఎక్స్ ప్రెస్ )**

నర్సంపేట నియోజకవర్గం చెన్నారావుపేట మండలం అమీనాబాద్ గ్రామానికి చెందిన కర్దూరి కోమాల-రాజు దంపతుల కూతురు మహేశ్వరి-రవి లా రిసెప్షన్ వేడుక సంగెం మండలం కొత్తపల్లె గ్రామంలో జరిగింది. ఈ కార్యక్రమానికి నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై నూతన దంపతులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అమనగల్లు పట్టణంలో వైభవంగా షబ్ ఎ బరాత్ పండుగ



**అమనగల్లు, ఫిబ్రవరి 14 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

అమనగల్లు పట్టణంలో గురువారం రాత్రి జామ మస్జీద్, మహ్మదియా మస్జీద్, మస్జీద్ హమాదే హిలాల్ మస్జిద్లలో ముస్లింలు షబ్ ఎ బరాత్ పండుగను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ముస్లింలు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. మౌలానా అబ్దుల్ వహీద్, లతిఫ్ లు మాట్లాడుతూ, ప్రతి ముస్లిం అల్లా అడుగు జాడల్లో పయనిస్తూ పరుల హితాన్ని కోరుకోవాలని సూచించారు. మత గురువులు ప్రతి ముస్లిం అల్లా సూచించిన మార్గంలో పయనించి, పవిత్ర త్యాగం, నీతి, నిజాయితీలకు మారుపేరు అవాలని ఆకాంక్షించారు. ఖురాన్ లో పొందుపరిచిన అంశాలు, ఖురాన్ విశిష్టత, ముస్లింలు అలవార్చుకోవాల్సిన పద్ధతులు తదితర విషయాలపై అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరూ తల్లిదండ్రులను గౌరవించాలంటూ సూచనలు చేశారు. ఈ సందర్భంగా నాతే షరీఫ్ వినిపించిన చిన్నారులకు బహుమతులు ప్రధానం చేశారు. అనంతరం మస్జీద్ లలో నిర్వహించిన దువా జాగరణ కార్యక్రమంలో ముస్లిం సోదరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అనాధఆశ్రమానికి బియ్యం అందజేసిన: సిఐ



**ఇబ్రహీంపట్నం ఫిబ్రవరి 14 ( నీలగిరి ఎక్స్ ప్రెస్ )**

మంచాల మండల పరిధిలోని అగపల్లిలో ఉన్న అనాధాశ్రమానికి యాచారం సిఐ నరసింహారావు రెండు క్వింటాల బియ్యం అందజేశారు . ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ అన్నదాశ్రమానికి ఆదుకోవడానికి ఆర్థిక సహాయం అందించాలని దాతలు ముందుకు రావాలని సూచించారు . ఈ కార్యక్రమంలో యాచారం పోలీస్ సిబ్బంది అనాధాశ్రమం నిర్వాహకులు ఉన్నారు

# కుటుంబ భారం మోస్తూ పోరాటం చేస్తున్న దీపికకు సహాయం

**-దీపికకు ఉచితంగా కుట్టు మిషన్ అందజేసిన విష్ణు సహస్ర నామా పారాయణ అద్యక్షుడు స్వరాజ్ బాబు**



**షాద్ నగర్ ,ఫిబ్రవరి 14(నీలగిరి ఎక్స్ ప్రెస్):** ఇటీవల తండ్రిని కోల్పోయిన పద్మశాలికి చెందిన కోట దీపిక (తండ్రి కీ. శే. కోట బాబయ్య) కుటుంబ భారం తనపై వేసుకుని ప్రైవేట్ ఉద్యోగం చేస్తూ తనకున్న సమయంలో కుట్టు మిషన్ కుడుతూ తన చెల్లి, తమ్ముళ్లను చదివించుకుంటూ తన తల్లిని పోసిస్తూ కష్టపడి కుటుంబ జీవితాన్ని కొనసాగిస్తోంది. ఈ పరిస్థితిని గమనించిన విష్ణు సహస్రనామ పారాయణ కమిటీ అధ్యక్షులు స్వరాజ్ బాబు గారు ఆమెను ప్రోత్సహిస్తూ శుక్రవారం నెహ్రూనగర్ హనుమాన్ దేవాలయంలో విష్ణు సహస్రనామ పారాయణ కమిటీ ఏర్పాటు చేసుకున్న సమావేశంలో కొత్త కుట్టు మిషన్‌ను బహుకరించారు. దీని ద్వారా ఆమె జీవనోపాధిని మరింత స్థిరంగా చేసుకునే అవకాశముంది అని అన్నారు. స్వరాజ్ బాబు మాట్లాడుతూ ఇప్పటి వరకు పెద పిల్లల చదువుకు మరియు పేదల ఉపాధి కొరకు ఎంతో మందికి ఆర్థిక సహాయం ఎంతో మంది పెద విద్యార్థుల చదువు కొరకు కూడా ఆర్థిక సహాయం అందించినట్టు గుర్తు చేశారు. అదే విధంగా పాతూరి సత్యనారాయణ సతీమణి పాతూరి ఇందిరా కూడా కోట దీపికకు రెండు వేల నగదును అంద జేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు, స్థానికులు పాల్గొని ఆమెకు శుభాకాంక్షలు తెలియజేశారు. స్వరాజ్ బాబు గారు, ఇందిరా గార్లు చేసిన ఈ సహాయాన్ని స్థానికులు ప్రశంసించారు. దీపిక తన జీవితాన్ని మెరుగుపరుచుకునేందుకు ఇదొక మంచి అవకాశం అని తెలిపారు. అనంతరం దీపిక స్వరాజ్ బాబుకు మరియు పాతూరి ఇందిరకు కృతజ్ఞతలు తెలిపారు..

# చెట్టు = అమ్మ
# చెత్త = రోగం

చెట్టు మన జీవితానికి అమ్మంత ప్రాముఖ్యమైనది. అది మనకు ప్రాణవాయువును అందిస్తుంది, ప్రకృతిని సంరక్షిస్తుంది, మన శ్రేయస్సుకు తోడ్పడుతుంది. చెట్టు ఉంటే జీవితం ఉందని చెప్పడం అసత్యం కాదు. మరోవైపు, చెత్త అనేది రోగాలకు కారణమవుతుంది. చెత్త ఎక్కడైతే పేరుకుపోతుందో అక్కడ పర్యావరణం కలుషితమవుతుంది, నీరు, గాలి, నేల నాశనం అవుతాయి.

**చెట్టు ఎలా అమ్మలా ఉంటుంది:**

-మనకు ఆక్సిజన్ అందిస్తుంది.

-నీడ, చల్లదనం, ఆహారం, చెక్క, ఔషధాలు అందిస్తుంది.

-ప్రకృతి మనుగడలో కీలక పాత్ర పోషిస్తుంది.

**చెత్త ఎలా రోగంగా మారుతుంది:**

-చెత్త పేరుకుపోతే దోమలు, చీమలు, బ్యాక్టీరియా పుట్టుక.

-కాలుష్యం వల్ల శ్వాసకోశ, నీరు మరియు ఆహారానికి సంబంధించిన రోగాలు.

చెట్టు మన జీవితానికి అమ్మవంటిది. అందుకే మనం చెట్లను నాటాలి, వాటిని కాపాడాలి.

చెత్త మన జీవనానికి రోగం. అందుకే చెత్తను తగ్గించాలి, పునర్వినియోగం చేయాలి, పర్యావరణాన్ని స్వచ్ఛంగా ఉంచాలి.

"ప్రకృతిని ప్రేమిద్దాం, జీవనాన్ని కాపాడుకుందాం!"

మీ నరేష్ దండు సామాజిక కార్యకర్త

# ఖర్చు చేసిన నిధుల నివేదికలు ఇవ్వాలి

**-ఆపార్ నమోదు సైతం త్వరగా పూర్తి చేయాలి**

**-జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**



**వనపర్తి, ఫిబ్రవరి 14(నీలగిరి ఎక్స్ ప్రెస్):** కేంద్ర ప్రభుత్వం ద్వారా జిల్లాకు మంజూరు అయిన పి.యం శ్రీ , సర్వ శిక్ష అభియాన్ కింద మంజూరు అయిన నిధులను ఫిబ్రవరి 20లోగా వంద శాతం ఖర్చు చేసిన నివేదికలు వాటిని నివేదికలు ఇవ్వాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. సెక్రటరీ ఎడ్యుకేషన్ డా. యోగితా రాణా శుక్రవారం మధ్యాహ్నం జిల్లా కలెక్టర్లు, విద్యా శాఖ అధికారులు, ప్రధానోపాధ్యాయుతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి కేంద్ర ప్రభుత్వ నిధుల వినియోగం పై సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా సెక్రటరీ ఏడ్యూకేషన్ డా .యోగిత రానా మాట్లాడుతూ పిఎం శ్రీ, సర్వ శిక్ష అభియాన్ కింద ప్రతి సంవత్సరం పాఠశాలల్లో మౌలిక వసతులు , క్షేత్రస్థాయి పరిశీలనల కొరకు విడతల వారీగా నిధులు విడుదల చేస్తుందని, కానీ చాలా జిల్లాలో 50 శాతం సైతం ఖర్చు చేయడం లేదని చెప్పారు.నిధులు ఖర్చు చేసి యూటిలైజేశన్ సర్టిఫికెట్ పంపిస్తే తిరిగి నిధులు విడుదల చేస్తారని తెలిపారు.అనంతరం కలెక్టర్ సమీక్ష నిర్వహిస్తూ గ్రీన్ స్కూల్, ఆత్మ రక్షణ, క్షేత్ర స్థాయి పరిశీలన, మౌలిక సదుపాయాలు, స్పోర్ట్స్, సైన్స్ బడ్జెట్ తదితర విభాగాలకు లక్షల్లో నిధులు విడుదల చేయడం జరిగిందని వాటి ఖర్చులు మాత్రం జరగటం లేదన్నారు.ఫిబ్రవరి, 20 లోపు నిధులు అన్ని ఖర్చు చేయాలని యం. ఈ. ఓ లు, పి.యం. శ్రీ ప్రదానోపాధ్యాయులను ఆదేశించారు.పి.యం. శ్రీ కింద జిల్లాలో (6) ప్రాథమిక పాఠశాలలు, 15 ఉన్నత పాఠశాలలు ఉన్నాయి. పి.యం శ్రీ పాఠశాలలు వారం రోజుల్లో నిధులు ఖర్చు చేసి నివేదిక ఇవ్వాలని,ఆపార్ నమోదు సైతం త్వరగా పూర్తి చేయాలని యం. ఈ. ఒ లను ఆదేశించారు.అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్, జిల్లా విద్యా శాఖ అధికారి అబ్దుల్ ఘనీ, మండల విద్యా అధికారులు,ప్రధానోపాధ్యాయులు, పంచాయతీ రాజ్ ఇంజనీర్లు తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి మాజీ ఎంపీటీసీ జ్యోతి అరవింద్ నాయక్ ఆర్థిక సహాయం





**యాచారం, ఫిబ్రవరి 14 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)** ఇటీవల మంతన్ గౌరెల్లి గ్రామానికి చెందిన సపవత్ గోపాల్ గుండెపోటుతో ఆకస్మాతుగా మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న మాజీ ఎంపీటీసీ జ్యోతి అరవింద్ నాయక్, మృతుని కుటుంబానికి 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. మృతుని కుటుంబానికి అన్ని వేళలా అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యులు యట శ్రీనివాస్, తరసింగ్, అబ్బానాగోని సోమయ్య, కనుక యాదయ్య, పూజ రమేష్, కనుక శ్రీను, శ్రీశైలం, జంగయ్య, కారంతోత్ మోతిలాల్, రామావత్ కిషన్, మోతిలాల్, పటాన్ అఖిల్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి



**మాడుగుల, ఫిబ్రవరి 15 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)** మా జాతీ ప్రజలలోని పేదరికాన్ని, దుఃఖాన్ని తెలుసుకొని, చైతన్య పరిచిన మహనీయుడు శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్. వారి 286వ జయంతి సందర్భంగా యావత్ భారత బంజారా సమాజం వారికి ఘన నివాళులు అర్పిస్తూ, వారి ఆలోచన విధానంలో ముందుకు సాగుతోంది. మాడుగుల మండలం పరిధిలోని గిరిజన సోదరులు కుభ్యతండలో 15 ఫిబ్రవరి 2025 రోజున శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాలు నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు పెద్దలు మరియు నేనావత్ దవురాజ్ బావోజి మాట్లాడుతూ, "మా జాతీ ప్రజలలోని పేదరికాన్ని, దుఃఖాన్ని తెలుసుకొని, చైతన్య పరిచిన మహనీయుడు శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్. వారి ఆలోచన విధానంలో ముందుకు సాగుతూ, యావత్ భారత బంజారా సమాజం వారికి ఘన నివాళులు అర్పిస్తోంది," అని చెప్పారు.


# ప్రముఖ ఎలక్ట్రానిక్స్ కంపెనీలో ఉద్యోగాలు పొందిన మహిళలకు నియామక పత్రాల అందజేత





**వెల్దండ, ఫిబ్రవరి 14 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)** టాస్క్ సీవోవో సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి సమక్షంలో, ఇటీవల ప్రముఖ ఎలక్ట్రానిక్స్ కంపెనీలో ఉద్యోగాలు పొందిన వెల్దండ మండలం చౌదర్పల్లి మరియు గొల్లోనిపల్లి గ్రామాలకు చెందిన 31 మంది మహిళలకు నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ, నియోజకవర్గంలో మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించడానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఆయన విజ్ఞప్తి మేరకు, ప్రముఖ ఎలక్ట్రానిక్స్ కంపెనీ వారు ఉద్యోగ అవకాశాలు అందించడానికి ముందుకు వచ్చినందుకు కృతజ్ఞతలు తెలిపారు. త్వరలో నియోజకవర్గ వ్యాప్తంగా జాబ్ రిక్రూట్మెంట్ డ్రైవ్స్ నిర్వహించి దాదాపుగా 3000 మంది నిరుద్యోగ మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రణాళిక సిద్ధం చేస్తున్నట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో టాస్క్ టీం సభ్యులు, ఐక్యత ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పరీక్షా కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన డిఐఈఓ



**మదనాపురం, ఫిబ్రవరి 14(నీలగిరి ఎక్స్ ప్రెస్) :** మదనాపురం మండల కేంద్రంలో 2024-25 విద్యా సంవత్సరానికి సంబంధించిన ఇంటర్ జనరల్ వృత్తి విద్య మూడో విడత ప్రయోగ పరీక్షల కేంద్రాలను డిఐఈఓ ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు జిల్లావ్యాప్తంగా 16 పరీక్ష కేంద్రాల్లో ఉదయం మధ్యాహ్నం రెండు భాగాలుగా సజావుగా జరుగుతున్నట్లు డిఐఈఓ ఎర్ర అంజయ్య తెలియజేశారు పరీక్ష కేంద్రాలలో ప్రాక్టికల్ తీరును ఆయన పరిశీలించారు విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూడాలని సి ఎస్ లను ఆదేశించారు.

# దామోదరం సంజీవయ్య ట్రస్ట్ చైర్మన్ వి.హనుమంతరావు ఆధ్వర్యంలో ఘనంగా జయంతి

**- పాల్గొన్న స్పీకర్ ...**

**హైదరాబాద్,ఫిబ్రవరి 14 (నీలగిరి ఎక్స్ ప్రెస్)**
మాజీ ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య ట్రస్ట్ చైర్మన్ విహనుమంతరావు ఆధ్వర్యంలో ఎల్బీ స్టేడియం వద్ద సంజీవయ్య పార్క్ లో దామోదరం సంజీవయ్య జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి నివాళులు అర్పించిన అసెంబ్లీ స్పీకర శ్రీ ప్రసాద్ కుమార్, మాజీ ఎంపీ వి. హనుమంతరావు, స్పీకర్ ప్రసాద్ కుమార్ గారు మాట్లాడుతూ ముఖ్యమంత్రిగా ఎఐసిసి అధ్యక్షునిగా చిన్నవయసులోనే మహోన్నత పదవులను అలంకరించినారని తెలిపారు శ్రీ వి హనుమంతరావు గారు మాట్లాడుతూ ముఖ్యమంత్రిగా ఏఐసీసీ అధ్యక్షునిగా పనిచేసే చనిపోయినాడు సొంత ఇల్లు కూడా లేదు ఇలాంటి నాయకులు చరిత్రలో నిలిచి పోతారని అన్నారు పీసీసీ జనరల్ సెక్రెటరీ ఆర్ లక్ష్మణ్ యాదవ్ బొల్లు కిషన్ లక్ష్మతి యాదగిరి గౌడ్, అఫ్సర్, యూసుఫ్ జాయి శంభుల శ్రీకాంత్ గౌడ్, గరిగంటి



రమేష్, దిండి రాంబాబు, పులి జగన్, ఎస్సీ సెల్ చైర్మన్ రమేష్ బాబు, శంభుల శ్రీకాంత్ గౌడ్, రామ్మోహన్, శ్యామ్ రావు, కుంకుమ రాజేశ్వరరావు, గడ్డం శ్రీధర్, కోటం అనిల్, రావుల సుధాకర్, లక్ష్మణ్, వీరన్న నాయక్, శ్రీకాంత్ శ్రీనివాస్ రెడ్డి అలీమ్ మణికాంత్ గౌడ్, శేఖర్, సోను, మహిళా కాంగ్రెస్ నాయకులు విజితా రెడ్డి శాంతమ్మ తదితరులు పాల్గొన్నారు.

# వంగూర్ ప్రజలకు బ్యాంకు సేవలు అందక ఇబ్బందులు





**వంగూర్, ఫిబ్రవరి 14 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
వంగూర్ మండల కేంద్రంలో ఒకే ఒక ప్రభుత్వ బ్యాంకు ఉండడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఐఓబి బ్యాంకులో రద్దీ పెరగడంతో సరి అయిన బ్యాంకు సేవలు అందడం లేదు. సిబ్బంది తక్కువగా ఉండటంతో బ్యాంకు పనులు చాలా ఆలస్యం అవుతున్నాయి. ప్రస్తుత పరిస్థితిని ఎదుర్కొనేందుకు, ప్రజలు ప్రభుత్వం వెంటనే స్పందించి వంగూర్ మండలంలో మరొక ప్రభుత్వ బ్యాంకు శాఖను ఏర్పాటు చేయాలని కోరుతున్నారు. అదనంగా, ఈ సమస్యల పరిష్కారానికి సిబ్బంది సంఖ్యను పెంచాలని కూడా ప్రజలు అభ్యర్థిస్తున్నారు.

# ఉప్పల వెంకటేష్ ఇంటికి ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత



**హైదరాబాద్, ఫిబ్రవరి 14 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
ఈరోజు హైదరాబాద్ పట్టణ కేంద్రంలో పలు కార్యక్రమాల్లో పాల్గొన్న నిజాంబాద్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత, కర్మన్ఘట్‌లోని మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ మరియు ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ ఇంటికి చేరుకుని, వెంకటేష్ కుటుంబ సభ్యులతో సమావేశమై పార్టీ వ్యవహారాలు చర్చించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితతో పాటు బిఆర్ఎస్ నాయకులు మరియు ఇతర ప్రముఖులు కూడా పాల్గొన్నారు.

# ఘనంగా దామోదర్ సంజీవయ్య 104వ జయంతి వేడుకలు



**హైదరాబాద్, ఫిబ్రవరి 14 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
హైదరాబాద్ పట్టణ కేంద్రంలోని ఎస్సీ కార్పొరేషన్ భవన్‌లో ఉమ్మడి రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి దామోదర్ సంజీవయ్య 104వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నాగరి ప్రీతం, రంగారెడ్డి జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు పాడి పెంటయ్య, మాడుగుల మండల ఎస్సీ సెల్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఏర్పుల స్వామి బిక్కయ్య మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో యాచారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మస్కు నరసింహ, రేవంత్ రెడ్డి మిత్రమండలి అధ్యక్షుడు జింకల భాస్కర్, ఏర్పుల మల్లికార్జున్, ఏర్పుల రాజశేఖర్, కడ్తాల మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు పోతుగంటి అశోక్, అన్మాస్పల్లి మాజీ సర్పంచ్ పోతుగంటి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ ఇసుక తరలిస్తే కఠిన చర్యలు తప్పవు

**- సీఐ నాగార్జున**



**కల్వకుర్తి, ఫిబ్రవరి 14 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
నాగర్ కర్నూలు జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ సూచన మేరకు శుక్రవారం కల్వకుర్తి సీఐ నాగార్జున, ఎస్సై మాధవ రెడ్డి, తెల్కపల్లి ఎస్సై లు దుందుభి వాగు పరిసర గ్రామ శివారు ప్రాంతాలు, ఎల్లికట్ట, రఘుపతి పేట గ్రామాలలో అక్రమ ఇసుక తరలింపు జరగకుండా పరిశీలించారు.
గ్రామ పెద్దలతో చర్చించి, అక్రమ ఇసుక రవాణా జరగకుండా చూడాలని సూచించారు. ఎవరైనా అక్రమంగా ఇసుక తవ్వకాలు జరిపితే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. అక్రమ ఇసుక తరలించిన వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకుంటామని, వాహనాలు స్వాధీనం చేసుకుని కేసులు నమోదు చేస్తామని సీఐ నాగార్జున హెచ్చరించారు.

# సీఎం రేవంత్ రెడ్డి ఫ్రస్టేషన్ తో మాట్లాడుతున్నారు

**- శ్రీరాముల అందెల**



**హైదరాబాద్, ఫిబ్రవరి 14 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రధాని నరేంద్ర మోదీపై వ్యక్తిగత వ్యాఖ్యలు చేయడంపై బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గ ఇంచార్జ్ శ్రీరాములు అందెల మండిపడ్డారు. ఈ సందర్భంగా, శ్రీరాములు మాట్లాడుతూ, "సీఎం రేవంత్ రెడ్డి ఫ్రస్టేషన్ తో మాట్లాడుతున్నారు. సొంత మంత్రులు, ఎమ్మెల్యేలు రేవంత్ రెడ్డిని ముఖ్యమంత్రి పదవి నుండి ఎలా తప్పించాలో ప్రయత్నాలు చేస్తున్నందున రేవంత్ రెడ్డి ఫ్రస్టేషన్‌కి గురవుతున్నారు," అని అన్నారు. మోదీ కులం విషయం ప్రస్తావిస్తూ రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను తప్పుబడుతూ, మోదీ కులం మార్పిడి చేసుకున్నట్లు చెప్పడంలో అవగాహన లోపం ఉందని, నిజానికి మోదీ కులాన్ని 1994లో కాంగ్రెస్ ప్రభుత్వమే బీసీ లో చేర్చిందని, చబిల్ దాస్ మెహతా ముఖ్యమంత్రిగా ఉన్నారని గుర్తుచేశారు. దేశ ప్రధానిపై రేవంత్ రెడ్డి ఇష్టానుసారంగా మాట్లాడితే భరించబోమని, రాహుల్ గాంధీ కులం ఏంటో చెప్పాలని డిమాండ్ చేశారు. మోదీ కులం మార్చుకుంటే 2004 నుండి 2014 వరకు ఉన్న యూపీఏ ప్రభుత్వం ఏం చేసిందని ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి డైవర్షన్ పాలిటిక్స్ చేయడంలో దిట్ట అని, తెలంగాణ ప్రజల దృష్టిని మళ్లించేందుకే ఇలాంటి ఇష్యూస్‌ని క్రియేట్ చేస్తున్నారని విమర్శించారు.

# షాద్ నగర్‌లో నాకాబంది

**సీఐ విజయ్ కుమార్ ఆధ్వర్యంలో ముమ్మరంగా తనిఖీలు**



**షాద్ నగర్, ఫిబ్రవరి 14 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణంలోని ఫరూక్ నగర్ ప్రాంతంలో స్థానిక పోలీసులు నాకాబంది నిర్వహించారు. వాహనాల తనిఖీలతో పాటు కిరాణా షాపుల్లో కూడా సోదాలు జరుగుతున్నాయి. స్థానిక సీఐ విజయ్ కుమార్, మహిళా ఎస్సై సుశీల, అదనంగా సిబ్బంది పెద్ద ఎత్తున చేరుకొని, అనుమానాస్పద ప్రాంతాల్లో సోదాలు నిర్వహిస్తున్నారు. శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు ఈ చర్యలు తీసుకుంటున్నట్లు సీఐ విజయ్ కుమార్ తెలిపారు. కోర్టు వెనుక భాగంలో గోల్డెన్ పార్క్, సీఎస్కే, శ్రీనివాస కాలనీ, అంబేద్కర్ కాలనీ తదితర ప్రాంతాలకు అనుసంధానమైన రహదారులపై పోలీసులు చాకచక్యంగా సోదాలు నిర్వహిస్తున్నారు.

# సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ పాత భవనాల కూల్చివేత



**హైదరాబాద్, ఫిబ్రవరి 14 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
హైదరాబాద్ పట్టణ పరిధిలో రాజధానికి తలమానికంగా ఉన్న సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ ప్రధాన భవనాలు కూల్చివేయబడ్డాయి. ఆధునీకరణ పనుల్లో భాగంగా 1952లో కట్టిన సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ ప్రధాన భవనాలను రైల్వే అధికారులు గురువారం కూల్చివేశారు. ఈ సంఘటనతో, అప్పటి కల సంస్కృతి ఇట్టిపడేలా నిర్మించిన ఈ కట్టడం గత స్ఫూర్తిగా మిగిలిపోయింది. 1874లో అప్పటి నిజాం నవాబు సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌ను నిర్మించారు.

# మ్యారిగోల్డ్ హెూటల్‌లో నాబార్డ్ కార్యక్రమం



**హైదరాబాద్, ఫిబ్రవరి 14 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
- ఈరోజు హైదరాబాద్ పట్టణంలోని మ్యారిగోల్డ్ హెూటల్‌లో నాబార్డ్ వారు నిర్వహించిన కార్యక్రమంలో రాష్ట్ర డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, వ్యవసాయ మరియు రైతు సంక్షేమ కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డి, వ్యవసాయ మరియు రైతు సంక్షేమ కమిషన్ సభ్యులు కె.వి.ఎన్ రెడ్డి, రాంరెడ్డి, గోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అనేక అంశాలపై చర్చించిన నేతలు, రైతు సంక్షేమం, వ్యవసాయ రంగ పురోగతిపై ప్రాధాన్యత ఇవ్వాలని రైతుల కోసం అనేక కొత్త ప్రతిపాదనలు, కార్యక్రమాలు అందించడానికి చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

# 14వ విడత సామాజిక తనిఖీ ప్రజా వేదిక




**వెల్దండ, ఫిబ్రవరి 14 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
వెల్దండ మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ భవన్‌లో 14వ విడత సామాజిక తనిఖీ ప్రజా వేదిక ఏర్పాటుచేశారు. 2013-2014 ఆడిట్‌కు సంబంధించిన విషయాలను ఈ సమావేశంలో చర్చించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డి.ఆర్.డి.ఓ. రాజేశ్వరి, ఎంపీడీవో సత్యపాల్ రెడ్డి, ఏపీవో ఈశ్వర్, పంచాయతీ కార్యదర్శులు మరియు ఎస్.ఆర్.పీ. & డి.ఆర్.పీ.లు పాల్గొన్నారు.